
మంథని : పెంజేరుకట్టలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మంథని: గాంధీచౌక్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు


మంథని: బోయినిపేటలో బతుకమ్మ ఆటలు ఆడుతున్న మహిళలు, యువతులు


మంథని : బతుకమ్మతో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని/మంథని రూరల్, అక్టోబర్ 22: తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు అత్యంత వైభవంగా నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ వేడుకలు మహిళలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని 13 వార్డులతో పాటు మండలంలోని 34 పంచాయతీల్లో ఏర్పాటు చేసిన స్థలాల్లో మహిళలు బతుకమ్మ ఆడుకున్నారు. ఉదయం నుంచే తంగేడు, టేకు, సీతమ్మ జెడలు, గునక, బంతి, చామంతి పూలతో పాటు వివిధ రకాల పూలను కొనుగోలు చేసి బతుకమ్మ అందంగా పేర్చి పసుపు, కుంకుమలతో గౌరమ్మ ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ప్రధాన చౌరస్తాల వద్ద బతుకమ్మలను ఏర్పాటు చేసుకొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. సౌండ్స్ బాక్స్‌ల్లో బతుకమ్మ పాటలను వేసుకొని మహిళలు, యువతులు నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకలను నిర్వహించుకున్నారు. ఆదివారం సాయంత్రం ప్రారంభమైన బతుకమ్మ ఆటలు మంగళవారం తెల్లవారుజాము వరకు కొనసాగగా మహిళలు, యువతులు ఉత్సాహాంగా నృత్యాలు చేశారు. బతుకమ్మ ఆటలకు ఎలాంటి ఇబ్బందులు ఆయా వార్డులో లైటింగ్ సిస్టమ్‌తో పాటు పలు ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు.

రామగిరి అక్టోబర్ 22 : గ్రామాల్లోతోపాటు సెంటినరీకాలనీలోని కార్మిక క్షేత్రంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ గుమ్మడి, తంగేడు, కట్ల పువ్వులతో బతుకమ్మలను పేర్చి మహిళలు తమ ఆట పాటలతో ఉత్సహంగా ఆడిపాడారు. ఆర్జీ – 3 డివిజన్‌లోని సెంటినరీకాలనీలోని కార్మిక కుటుంబ సభ్యులంత రాణిరుద్రమదేవి క్రీడా మైదనం సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ, ఫ్యామిలి డే వేడుకలను ఏర్పాటు చేసిన వేదికల వద్ద మహిళలంత కలిసి సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహిచుకున్నారు.

ముత్తారం అక్టోబర్ 22: ముత్తారం మండల వ్యాప్తంగా అంగరంగా వైభంవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.భక్తి శ్రద్దలతో బతుకమ్మను తీర్చిదిద్ది గౌరి పూజలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకలో మండల ప్రజలు ఎంతో సంతోషంగా పాల్గొన్నారు.


మంథని : పద్మశాలి వీధిలో బతుకమ్మపై ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమ


మంథని : బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు


రామగిరి : సెంటినరీకాలనీలో వేడకల్లో పాల్గొన్న అధికారులు, సేవా సమితి సభ్యులు

## ఓడేడ్ లో కబడ్డీ పోటీలు

ముత్తారం అక్టోబర్ 22: సద్దుల బతుకమ్మ , దసరా వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ఓడేడ్‌లో సర్పంచ్ సిరికొండ బక్కారావు తల్లి సిరికొండ లక్ష్మీబాయి స్మారకార్థం ఆదివారం కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన మొదటి విజేతకు రూ. 3 వేలు , రెండె విజేతకు రూ.2 వేలతో పాటు షీల్డులను అందించారు. పాల్గొన్న ప్రతి టీంకు వేయిరుపాయల చొప్పున నగదు అందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు క్రీడాకారులు పాల్గోన్నారు.

## మానవ సేవే మాధవ సేవ

కోల్‌సిటీ, అక్టోబర్ 22: మానవ సేవయే మాధవ సేవ అని చాటారు గోదావరిఖని లక్ష్మీనగర్‌లో గల శ్రీ వాసవి మాత దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు. అమ్మవారిని ఆరాదించడంలోనే గాదు... అనాథ వృద్ధులను ఆదుకోవడంలోనూ పెద్ద మనసు చాటుకున్నారు. గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని సీటీ స్కాన్ వద్ద శ్రీ వాసవి మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి మాతను ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం స్థానిక ఈశ్వర కృప వృద్ధాశ్రమంకు చేయూత అందించారు. దుర్గామాత సన్నిధిలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతర ధరణి రియల్ ఎస్టేట్ సహకారంతో ఆశ్రమంకు వాషింగ్ మిషన్, శివ సత్యవతి దంపతుల సహకారంతో ప్యూరిఫైడ్ వాటర్, అనంతుల మాధవి రాజశేఖర్‌ల కుమారుడు వెంకటేష్ జన్మదినం సందర్భంగా వృద్ధ మహిళలకు నూతన వస్త్రాలను అందజేసి ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏ.కృష్ణ, వీరేశం, బీ.అనిల్, ఎం.ఆనంద్ భక్తులు పాల్గొన్నారు. కాగా, ఉత్సవ కమిటీ సభ్యుల ఔదార్యాన్ని స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

## దళిత హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా

కోల్‌సిటీ, అక్టోబర్ 22ః దళితుల హక్కుల పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు, రామగుండం మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం గోదావరిఖనికి వచ్చిన ఆయన్ను ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ, చారిటబుల్ ట్రస్టు కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇటీవల డాక్టరేట్ అవార్డు పొందిన దుర్గం నర్సయ్య, బండారి కనకయ్య సన్మానించి అభినందనలు తెలిపారు. సంఘం రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ బొంకూరి మధు, నాయకులు పాల్గొన్నారు.